# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం. 11/2024 తేది. 21-10-2024

డియర్ కామ్రేడ్స్,

**దీపావళి పండుగ శుభాకాంక్షలతో,**

**71వ ఎన్.ఎఫ్.పి.టి.ఇ./ఎన్.ఎఫ్.టి.ఇ. ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు...**

తేది. 13-09-2024న హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశము కా॥ క్రిష్టమరాజు గారి అధ్యక్షతన యూనియన్ ఆఫీసు ఆవరణలో జరిగింది. అన్ని బ్రాంచీల నుండి మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో హాజరైనారు. సర్కిల్ కార్యదర్శి, సర్కిల్ అధ్యభులు, సర్కిల్ ప్యాట్రిన్, కా॥ వేణుగోపాల్ సి.ఒ.ఎస్., కా॥ పన్నాలాల్ ఎ.సి.ఎస్., కా॥ సత్యనారాయణ సర్కిల్ ఉపాధ్యక్షులు మరియు కా॥ ఎన్. వెంకటేశ్వర్లు, కా॥ ముత్యాలు, కా॥ సాదిక్ మియా, కా॥ డి. క్రిష్ణ మొదలగు సీనియర్ కామ్రేడులు కూడా హాజరైనారు. ముందుగా కా॥ వి.కె. ముత్తు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఈ మధ్యలో పరిష్కరించబడిన సమస్యలు మరియు క్రొత్త మెంబర్లను చేర్పించడములో చేసిన కృషి గురించి తెలుపుతూ దానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. కొందరు సభ్యులు మాట్లాడుతూ వేజ్ రివిజన్ పరిష్కరించక పోవడము బాధాగా యున్నదని చెప్పారు. అదే విధంగా ఈ మధ్య కాలంలో వి.ఆర్.ఎస్.పై చాలా పుకార్లు వస్తున్నాయని చెప్పారు. సర్కిల్ కార్యదర్శి గారు వేజ్ రివిజన్ పరిస్థితి, పెన్షన్ విధానాలు (ఒ.పి.ఎస్/ ఎన్.పి.ఎస్/ యు.పి.ఎస్) మరియు వి.ఆర్.ఎస్. లపై వాస్తవ పరిస్థితులు తెలియచేశారు. అయినా సభ్యులు సంతృప్తిగా యున్నట్టుగా కనబడలేదు. కా॥ బి. సునిత సర్కిల్ అధ్యక్షురాలు ఆర్గనైజేషన్‌ను హైదరాబాద్‌లో ఇంకా అభివృద్ధిలోనికి రావటానికి అందరు సహకరించాలని కోరారు. తరువాత జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ హైదరాబాద్ యూనియన్ ఆఫీసును డెవలమ్‌మెంట్ కు ఇస్తామని కాంట్రాక్టర్‌తో తొందరలో ఎం.ఒ.యు. చేసుకుంటామని చెప్పగా అందరు ఆహ్వానించారు. (60% - 40% బేసిస్) ఆ తరువాత జిల్లా యూనియన్ అందరు అతిధులను శాపులవతో సన్మానించారు. అదే విధంగా సూపర్ ఆన్వేషన్‌లో రిటైర్డ్ అయిన కా॥ లక్ష్మయ్య, కా॥ ధర్మరాజు, కా॥ సాధిక్ మియా, కా॥ శ్రీనివాస్ గౌద్ గార్లను మెమెంటో, శాలువలతో, పూల మాలలతో సన్మానించారు. క్రొత్త మెంబర్లు ఎక్కువగా తెచ్చిన కా॥ వేణుగోపాల్, కా॥ అశోక్ గార్లను కూడా శాలువలతో సన్మానించారు. ఈ సమావేశానికి కా॥ పరమజ్యోతి, కా॥ లక్ష్మయ్యగార్లు భోజన సదుపాయములు కల్పించారు. వారికి ధన్యవాదములు. భోజన విరామము తర్వాత కా॥ వి.కె. ముత్తుగారి వందన సమర్పణతో సమావేసము ముగిసింది.

2. తేది. 04-10-2024 డైరెక్టర్ (హెచ్.ఆర్) గారితో ఫార్మల్ మీటింగ్ జరిగినది. సమావేశానికి జి.ఎం. (ఎస్టా), పి.జి.ఎం.(ఎస్.ఆర్), పి.జి.ఎం. (అడ్మిన్), పి.జి.ఎం. (పర్సనల్) మరియు డైరెక్టర్ (హెచ్.ఆర్.) గారి సమక్షములో జరిగింది. ఆ సమావశములో జరిగిన విషయాలను క్లుప్తంగా మీ ముందుంచుచున్నాను. ఇంకా మినిట్స్ రావలసివున్నది.

(1) వి.ఆర్.ఎస్. ప్రపోజల్ ఏదీ లేదని డైరెక్టర్ (హెచ్.ఆర్.) గారు ఖరాకండీగా తెలియజేశారు.

(2) కారుణ్య నియామకాలు మొత్తం 330 కేస్‌లున్నాయని, దానిపై ఉన్న బ్యాన్ ఎత్తివేసే విషయాన్ని పై అధికారులతో మాట్లాడి ఒక పరిష్కారము కనుగొనడానికి ప్రయత్నిసున్నామని చెప్పారు. అది జరిగిన జరుగకున్నా కొన్ని సం॥ల తర్వాత ఒక మంచి మాట విన్నాము.

(3) స్టాఫ్‌కు ఇచ్చే లివరీస్ యూనిఫామ్, సోప్, టవల్, గ్లాస్ మొదలగు వాటిపై త్వరలో నిర్ణయిస్తామని తెలియజేశారు.

(4) 3వ వేజ్ రివిజన్ కమిటీ సమావేశము అక్టోబర్ 2024 మూడవ వారంలో జరుపుతామన్నారు.

(5) ఫెస్టివల్ అడ్వాన్ పెంపు పై సి.ఎం.డి, డైరెక్టర్ (ఎఫ్) లతో మాట్లాడి నిర్ణయము తీసుకుంటానని చెప్పారు.

(6) డి.ఒ.టి.లో అపాయింట్ అయి, ట్రైనింగ్ పూర్తి చేసిన తర్వాత బి.ఎస్.ఎన్.ఎల్.లో చేరిన వారి పి.ఒ.ల గూర్చి, ఒ.పి.ఎస్. గూర్చి సీరియస్‌గా వర్క్ అవుట్ చేస్తున్నామని చెప్పారు. పరిష్కారము కాగలదని ఆశిద్దాము.

(7) రూల్ -8 / రూల్ -9 ట్రాన్స్‌ఫర్‌ల విషయములో ఒక కమిటీ వేసి ఇప్పుడున్న నిబంధనలు సడలింపు చేయడానికి మార్గాలు కనుగొని యూనియన్‌లతో మాట్లాడి త్వరలో ఆర్డర్‌లు ఇచ్చి పరిష్కరిస్తామని చెప్పారు.

(8) వేకెన్సీలు లేని కారణంగా చాలా రాష్ట్రాలలో టి.టి., జె.ఇ., జె.టి.ఒ. పరీక్షలు జరుగుట లేదని చెప్పగా ఆ

విషయాన్ని లోతుగా ఆలోచిస్తున్నామని తొందరలో పరిష్కారము కనుగొంటామని చెప్పారు.

(9) క్యాజువల్ మజ్దూర్ల/ టి.ఎస్.ఎం.లకు జనవరి నుండి ఇవ్వాల్సిన డి.ఎ.పై డైరెక్టర్ (ఎఫ్)/ సి.ఎం.డి. గార్లతో మాట్లాడి పరిష్కరిస్తామని ఖచ్చితంగా చెప్పారు.

(10) అన్ని లెవల్స్‌లో కౌన్సిల్స్ జరిపిస్తామని చెప్పారు.

(11) న్యూ ప్రమోషన్ పాలసీపై ఎగ్జిక్యూటీవ్ / నాన్ ఎగ్జిక్యూటీల తేడా తెలియజేయగా అది పాలసీ మ్యాటర్ కనుక పరిష్కరించటానికి టైం పడుతుందని చెప్పారు. ఎన్.ఇ.పి.పి.వల్ల ఎంప్లాయిస్‌కు అక్కడక్కడ రికవరీ జరిగిందని చెప్పాగా, వాటి వివరాలు తెలియచేస్తే, నెల రోజులలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇది కాకుండా పి.ఒ.లు రానివారి సమస్య, కొన్ని రాష్ట్రాలలో జి.ఎం.(హెచ్.ఆర్.)లు పక్షపాతంగా వ్యవహరించడాన్ని (ముఖ్యంగా బీహార్, యు.పి.(ఈస్ట్) తెలియజేయగా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

3. తేది. 01-10-2024 నుండి ఐ.డి.ఎ. 6.4% పెరిగిందని తెలిసింది. అంటే మొత్తం 217.8 + 6.4 - 224.2% తేది. 01-10-2024 నుండి అమలులోనికి వస్తుంది. దీనిపై ఇంకా డి.పి.ఇ.ఆర్డర్లు రావాల్సి వున్నది.

4. మన రాష్ట్ర వార్షిక సమావేశాలు నవంబర్ 18, 19 తేదీలలో ఖమ్మంలో జరుగును. మొదటి రోజు మ॥ 2.00 గం॥లకు సర్కిల్ వర్కింగ్ కమిటీ సమావేశము వుంటుంది. కావున జిల్లా కార్యదర్శులు తమ తమ జిల్లాల నుండి ఎంత మంది ప్రతినిధులు వస్తున్నది ముందుగానే ఖమ్మం జిల్లా కార్యదర్శి గారికి తెలియజేయాలి. వారి టెలిఫోన్ నెం. 9440101313, 8317546261.

5. మన సర్కిల్ ఆఫీసులో వున **"టెలికం అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీస్ ఎంప్లాయిస్ కో-ఆపరేటీవ్ క్రెడిట్ సొసైటీ"** యొక్క ఎన్నికలు తేది. 01-10-2024న జరిగినవి. ఆ సొసైటీకి మన సర్కిల్ ఆఫీస్ కార్యదర్శి గారైన కా॥ బి. గీతాగారు అధ్యక్షులుగా, శ్రీ జి. రవీందర్ గారు కార్యదర్శిగా, మరియు శ్రీ బి. శివప్రసాద్ గారు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. వారికి ఎన్.ఎఫ్.టి.ఇ. తెలంగాణ సర్కిల్ శుభాభివందనములు తెలియజేస్తున్నది.

6. మన ఆల్ ఇండియా యూనియన్ కార్యవర్గ సమావేశములు తేది. 19-10-2024 మరియు 20-10-2024న మహారాష్ట్రలోని సాంగ్లీ పట్టణములో ఘనంగా జరిగినవి. కొన్ని రాష్ట్రాలు మినహా అన్ని రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరైనారు. నాకు తెలిసినంత వరకు ఇది వరకు జరిగిన కార్యవర్గ సమావేశాలు ఇంత ఘనంగా ఎప్పుడు జరగలేదు. రెండు రోజులు సమస్యలపై చర్చలు సాఫీగా మరియు హుందాగా జరిగినవి. మన రాష్ట్రం నుండి సర్కిల్ కార్యదర్శితో పాటు హెచ్.టి.డి. నుండి 6 గురు ప్రతినిధులు హాజరైనారు. ముఖ్యంగా ఈ సమావేశములలో 3వ వేజ్ రివిజన్, స్టాగ్నేషన్, పరీక్షలు నిర్వహించుటలో జరుగుతున్న కార్యాలాపన, అన్యాయాలు, ప్రమోషన్ పాలసీ, కారుణ్య నియామకాలపై ఉన్న బ్యాన్ ఎత్తివేయడంపై సుదీర్ఘంగా చర్చించడమైనది. వీటిపై మన ప్రధాన కార్యదర్శిగారు వివరాలు ఇస్తూ, స్టాగ్నేషన్ లేకుండా / రాకుండా యుండే స్కేల్స్‌పై మేనేజిమెంట్ సమ్మతిస్తే, ఫిట్‌మెంట్‌పై రాద్ధాంతము చేయకుండా తాను వేజ్ అగ్రిమెంట్‌కు సిద్ధమని తేది. 23-10-2024న జరిగే సమావేశములో కచ్చితంగా తెలియజేస్తానని అన్నారు. రెండవ రోజు సమావేశానికి స్నేహ ప్రధాన కార్యదర్శి అయిన కా॥ అడ్సుల్ మరియు వారి సర్కిల్ కార్యదర్శి కా॥ తోరే, కా॥ శ్రీనివాస్, ఎ.జి.ఎస్. గార్లు అతిథులుగా సమావేశములకు హాజరైనారు. కా॥ అడ్సుల్ గారు కుండ బద్ధలు కొట్టినట్లుగా 3వ వేజ్ రివిజన్ / పి.ఆర్.సి. మరియు సెకండ్ వి.ఆర్.ఎస్.పై జరుగుతున్న పరిణామాల గూర్చి తెలియజేస్తూ, 3వ పి.ఆర్.సి./ 3వ వేజ్ రివిజన్ జరగడానికి శక్తి వంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని మరియు సాధించి తీరుతామని తెలియజేశారు. వారికి ధన్యవాదములు. ముఖ్యంగా సాంగ్లీ కామ్రేడ్‌లు మరియు కా॥ రంజన్‌ధాని సర్కిల్ కార్యదర్శి గార్ల పట్టుదల, కార్యదీక్ష, వ్యవహార శైలిని అందరు కొనియాడారు. వీరందరు దివంగత కా॥ విచారే గారికి దగ్గర మిత్రులు. స్వార్థం లేకుండా ఎన్.ఎఫ్.టి.ఇ.ని బలపర్చడంలో వారికున్న నిబద్ధత మరువలేనిది, వారందరికి తెలంగాణ సర్కిల్ యూనియన్ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నది.

భవదీయుడు

ఎ. రాజమౌళి (signature)

(ఎ. రాజమౌళి)

సర్కిల్ కార్యదర్శి